www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 11 డిసెంబర్ 2025

5

కాకినాడ

గొల్లప్రోలులో కొనసాగుతున్న పోలీస్ పికెట్

ప్రజాశక్తి-గొల్లప్రోలు

క్రైస్తవులు, విశ్వహిందూ పరిషత్ మధ్య నెలకొన్న వివాదం నేపథ్యంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా స్థానిక కొత్తపేట వీధిలో చర్చి వద్ద పోలీస్ పికెట్ కొనసాగిస్తున్నారు. ఆయా ప్రాంతాలలో ప్రజలు గుమిగూడకుండా 144 సెక్షన్ విధించారు. ముందు జాగ్రత్తగా ఉన్నత అధికారులు పోలీస్ పికెట్ కొనసాగిస్తున్నారు. క్రైస్తవులు, హిందువులు మధ్య వివాదంపై తహశీల్దార్ రామ్ కుమార్ శాంతి చర్చలు జరిపారు. ఈ సమావేశంలో పాస్టర్ ఇశ్రాయేలు రాజబాబు మాట్లాడుతూ క్రైస్తవ వేడుకలు నిర్వహించుకోవడానికి తమకు అవకాశం కల్పించాలన్నారు. లౌడ్ స్పీకర్లతో తమకు ఇబ్బంది కలిగిస్తున్నారని హిందువులు తెలిపారు.

సకాలంలో రబీ సాగయ్యేనా..?

- రబీ సాగుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం
- మార్చి 31 కల్లా రబీ పంట కాలం పూర్తి
- నెలాఖరుకల్లా నారుమళ్లు, నాట్లు
- సాగు నీటి వ్యవస్థలు పటిష్టమైతేనే సాధ్యం

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

వ్యవసాయ శాఖ అధికారులు ఈ ఏడాది కూడా రబీ ప్రణాళికలను సిద్ధం చేశారు. సాగు సీజన్ను ముందుకు తీసుకురావడం ద్వారా ప్రకృతి వైపరీత్యాల నుంచి పంటలను కాపాడవచ్చనే ఉద్దేశంతో అధికారులు ఏటా మొక్కుబడి తంతుగా ఈ ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఆచరణలో ముందస్తు సాగు సాధ్యం కావడం లేదు. నిర్దేశించిన సమయానికి రబీ పూర్తయ్యేలా కనిపించడం లేదు. 2026 మార్చి 31 కల్లా పంటకాలం పూర్తయ్యేలా నిర్ణయం చేసినప్పటికీ సాగునీటి వ్యవస్థలో ఉన్న లోపాల వల్ల సాధ్యమయ్యే పరిస్థితి కనిపించడం లేదు. పాలకుల తీరుతో కాలువల ఆధునీకరణ పనులు సక్రమంగా ముందుకు సాగని దుస్థితి నెలకొంది. ఏలేరు వంటి ప్రధాన ప్రాజెక్టును ఆధునీకరణ పనులు చేపట్టకపోవడంతో రైతులు ప్రతి సంవత్సరం తీవ్రస్థాయిలో నష్టపోతున్నారు. గత రబీలోనూ ఇదే జరిగింది. ఇప్పుడు ఈ ఏడాది రబీ సీజన్లోనూ మరోసారి నష్టాలు తప్పవా అంటూ పలువురు రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో రబీ సాగుకు అనుగుణంగా జిల్లా వ్యవసాయ శాఖ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ నెల ఒకటి నుంచే సాగు ప్రక్రియ ప్రారంభించారు. రబీలో 1,77,490 ఎకరాల్లో వరి సాగవుతుందని అంచనా వేస్తున్నారు. గోదావరి సెంట్రల్ డెల్టా, పిఠాపురం బ్రాంచి కెనాల్, ఏలేరు, ఇతర వనరుల ద్వారా సాగునీరు అందించడానికి జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశంలో ఇటీవల నిర్ణయించారు. డిసెంబరు 1 నుంచే కాలువలకు సాగునీరు విడుదల చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. వెదజల్లు పద్ధతి ద్వారా 1.10 లక్షల ఎకరాలు సాగు చేపట్టే విధంగా రైతులను సన్నద్ధం చేయాలని భావిస్తున్నారు. సుమారు 35 వేల క్వింటాళ్ల విత్తనాలు, 61 వేల టన్నుల ఎరువులు అవసరం అవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. మొత్తంగా రబీకి గట్టెక్కించాలనే లెక్కలతో వ్యవసాయ శాఖ ఈసారి కూడా ప్రణాళికలు రెడీ చేసింది.

ఏటా ఇదేనా...?

జిల్లాలో సాగు సీజన్ను ముందుకు తీసుకురావడం వల్ల ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం వాటిల్లకుండా బయట పడవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. నిర్దేశించిన సమయానికి రబీ పూర్తి అయితే మార్చి చివరికల్లా పంట చేతికొస్తుంది. ఆ తర్వాత అపరాలు మూడో పంటగా సాగు చేసుకోవచ్చు. జూన్ మొదటి వారంలోనే ఖరీఫ్ పనులను మొదలు పెట్టుకోవచ్చు. దీని వల్ల సీజన్ ముందుకు వస్తుంది. అక్టోబరు, నవంబరులలో వచ్చే తుపానులు, వరదల వల్ల నష్టం రాకుండా ఉంటుంది. ఈ నేపథ్యంలో బలమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించామని వ్యవసాయ శాఖ ప్రతీ ఏటా చెబుతూనే ఉంది.

అరకొర పనులే...

ఇటీవల వచ్చిన మొంథా తుపాను అన్నదాత నడ్డి విరిచింది. కష్టాలను మిగిల్చింది. సుమారు 60 వేల ఎకరాల్లో రైతులు సుమారు రూ.150 కోట్ల విలువైన వివిధ పంటలను కోల్పోయారు. ఇందులో 52 వేల ఎకరాల్లో వరి పంట ఉంది. ప్రభుత్వం వరికి ఎకరాకు రూ.10 వేల చొప్పున సుమారు రూ.52 కోట్లు పరిహారం ఇవ్వేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపారు. మొన్న తుపానుల వల్ల నష్టం తీవ్రత పెరగడానికి ప్రధాన కారణం సాగునీటి వ్యవస్థలు సక్రమంగా లేకపోవడమే. సాగునీటి వ్యవస్థలను సమర్ధవంతంగా కాపాడి, రబీ పంటలకు ఇబ్బంది లేకుండా సాగునీటిని నిల్వలు పూర్తిస్థాయిలో లేకపోవడంతో ఈ రబీకి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. కాల్వల ఆధునీకరణ సక్రమంగా లేకపోవడంతో సాగునీరు క్షేత్రస్థాయిలోకి పూర్తిస్థాయిలో వచ్చే పరిస్థితులు కనిపించడం లేదు. గతేడాది సెప్టెంబర్లో భారీ వరదల వల్ల జిల్లాలో ఏలేరు ప్రాజెక్టు పరిధిలోని 6 మండలాల్లో 208 చోట్ల ఏలేరు కాలువ వెంబడి గండ్లు పడ్డాయి. దీంతో భారీ నష్టం వాటిల్లింది. ఈ గండ్ల పూడ్చేందుకు రూ.19.53 కోట్లు అవసరం అవుతాయని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. జిల్లా కలెక్టర్ చొరవతో కొన్ని పనులు పూర్తి అయ్యాయి. ఇంకా మేజర్ వర్కులు మొదలు కాలేదు. పలు పనులను ఇప్పటి వరకు తాత్కాలిక పనుల్లో భాగంగా ఇసుక బస్తాలతో అడ్డుకట్టు వేశారు. ఈ పనులు పూర్తయితేనే గాని సాగునీరు పూర్తిస్థాయి రైతులకు అందే పరిస్థితి కనిపించడం లేదు. ఈ ఏడాది కూడా రబీకి ఇబ్బందులు ఏర్పడనున్నాయి. పలు చోట్ల క్లోజర్ పనులు పూర్తిస్థాయిలో ముందుకు సాగలేదు చేసిన పనులకు సైతం బిల్లులు అరకొరగానే అందాయని కాంట్రాక్టర్లు గగ్గోలు పెడుతున్నారు. ఇలా జిల్లాలో కొన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరించగలిగితేనే సాగు పనులు సక్రమంగా ముందుకు సాగే అవకాశం ఉంటుంది.

ప్రణాళిక ప్రకారం జరిగేనా..

జిల్లాలో ఇప్పటికీ వరి కోతల పనులను జరుగుతున్నాయి. తుపాను కారణంగా చాలా చోట్ల పనులు ఆలస్యం అవుతున్నాయి. ప్రణాళిక ప్రకారం రబీ పనులు జరిగేనా అనే అనుమానాలు రైతుల నుంచి వ్యక్తమవుతున్నాయి. కాలువల ఆధునీకరణ పూర్తి స్థాయిలో లేకపోవడంతో సాగునీరు కూడా క్షేత్రస్థాయిలో అందడం లేదు.

భూసేకరణను వేగవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షాన్ మోహన్ సగిలి

ప్రజాశక్తి కాకినాడ

జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టరేట లో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్తో కలిసి కలెక్టర్ షాన్మోహన్ కాకినాడ రూరల్ వాకలపుడి నుంచి అన్నవరం వరకూ నిర్మించిన జాతీయ రహదారి భూ సేకరణ పురోగతి, కాకినాడ సెజ్ భూములు రైతులు పేరున బదిలీ చేసే ప్రక్రియపై రెవెన్యూ, అధికారులతో సమావేశం నిర్వహించారు. భూ సేకరణ, సెజ్ భూముల వివరాలపై అధికారులతో జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ కాకినాడ పోర్టును జాతీయ రహదారులకు అనుసంధానం చేసే ప్రక్రియలో భాగంగా వాకలపుడి నుంచి అన్నవరం వరకు నిర్మించిన జాతీయ రహదారికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పని చేయాలన్నారు. నిర్ణీత సమయంలోగా భూ సేకరణ పనులు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. కాకినాడ జిల్లాలో యు.కొత్తపల్లి, తొండంగి మండలాల్లో ఎస్ఇజెడ్ లిమిటెడ్ కింద కాకినాడ డివిజన్, పెద్దాపురం డివిజన్ పరిధిలో ప్రత్యామ్నాయ భూమి 259.040 ఎకరాలు, రైతులు వదిలేసిన భూమి 930.176 ఎకరాల భూమిని 1,545 మంది రైతులకు బదిలీ చేయాల్సి ఉందన్నారు. ఈ భూములకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ పత్రాలపై స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు పూర్తిగా మినహాయింపు ఇవ్వడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేసేందుకు రెవెన్యూ, కెఎస్ఇజెడ్, శాఖల అధికారులు సమన్వయతో పని చేసి, సెజ్ భూములను రైతుల పేరును బదిలీ చేసే ప్రక్రియ సజావుగా సాగేందుకు కృషి చేయాలని కలెక్టర్ షాన్ మోహన్ అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డిఒలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీరమణి, ఎస్ఇజెడ్ ఎస్డిసి ఎన్.శ్రీధర్, కాకినాడ సెజ్ జిఎం ఎం.శ్రీనివాసు పాల్గొన్నారు.

సిఐటియు మహాసభను జయప్రదం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-కాకినాడ

ఈ నెల 31 నుంచి విశాఖలో నిర్వహించే సిఐటియు ఆలిండియా సభను జయప్రదం చేయాలని సిఐటియు నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, కో కన్వీనర్ పలివెల వీరబాబు పిలుపునిచ్చారు. బుధవారం శానిటేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సిహెచ్.విజయకుమార్ అధ్యక్షతన జిజిహెచ్ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి మూడేళ్లకు ఒకసారి సిఐటియు అఖిలభారత మహాసభలు నిర్వహిస్తారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2000 సంవత్సరంలో హైదరాబాద్లో మహాసభ జరిగిందన్నారు. ప్రస్తుతం 18వ అఖిలభారత మహాసభలు విశాఖ నగరంలో జరుగుతున్నాయన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ లేబర్ కోడ్లు తీసుకొచ్చిందన్నారు. కార్మిక హక్కుల రక్షణ, చట్టాల పరిరక్షణకై ఈ మహాసభల్లో చర్చించి కార్యాచరణ రూపొందిస్తారని తెలిపాకరు. ఈ సమావేశంలో శానిటేషన్ వర్కర్స్ యూనియన్ కమిటీ సభ్యులు జె.శేషు, ఆర్.రమేష్, ఎం.ఏసు, ఎస్.వాసు, జి.కల్యాణ్, బి.కృష్ణవేణి, బి.మంగతాయారు, డి.శారద, బి.శ్రీకాంత్, డి.దుర్గాప్రసాద్, ఎం.రవి పాల్గొన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

ప్రజాశక్తి-గండేపల్లి

ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ నాయకంపల్లిలో నిర్వహించిన ప్రత్యేక శిబిరం విజయవంతంగా ముగిసింది. బుధవారం వాలంటీర్లు గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'స్టాండ్ ఫర్ నెక్ట్ జెన్' అనే అవగాహన, ప్రోత్సాహక కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళా విద్యార్థినులకు శానిటేషన్పై అవగాహన కల్పించారు. 8, 9, 10వ తరగతి విద్యార్థులకు భవిష్యత్తులో చదువు పరంగా వారికి లభించే అవకాశాలు, వారి కలలకు సరిపడే కోర్సులను ఎంచుకోవడం ఎలా అనే విషయాల్లో మార్గదర్శనం చేశారు. దీంతో పాటు విద్యార్థులు, విద్యార్థినుల కోసం క్రీడా పోటీలు కూడా ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రమేష్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎం.రఘునాథ్, సిహెచ్.రామ్ప్రసాద్ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న నవీన్

27 మందికి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - జగ్గంపేట

ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 27 మందికి విడుదలైన చెక్కులను టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ బుధవారం స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో అందజేశారు. పేదరికంలో ఉన్నవారికి వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం సిఎంఆర్ఎఫ్ ద్వారా రోగులకు సహాయాన్ని అందిస్తుంది. దానిలో భాగంగా నియోజకవర్గంలోని 27 మందికి రూ.17.78 లక్షలు విడుదల కావడంతో వాటిని రోగుల బంధువులకు అందించారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపిపి తోట రవి, రాజపుడి సర్పంచ్ బుసాల విష్ణుమూర్తి, టిడిపి నాయకులు ఎస్విఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, తోట గాంధీ, నీలం శ్రీను, పాండ్రంగి రాంబాబు, రేఖ బుల్లిరాజు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలు ప్రారంభం

ప్రజాశక్తి-గొల్లప్రోలు

స్థానిక ఆర్సిఎం దేవాలయం ఫాదర్ మరియ దాసు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ప్రారంభించారు బుధవారం ఎస్సి కాలనీలో వీధుల గుండా క్రిస్మస్ తాత, దేవదూతల వేషధారణలతో విద్యుత్ కాంతుల మధ్య క్రిస్మస్ క్యారల్స్ ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో క్రైస్తవులు పాల్గొని ఏసుక్రీస్తు జన్మదినాన్ని గుర్తు చేసుకుంటూ ఆనందంగా పాటల ద్వారా ఇంటింటా ప్రార్థనలు చేస్తూ క్యారల్స్ నిర్వహించారు. ఈ వేడుకలో కె.డేవిడ్ రాజు, యూత్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఘనంగా మానవ హక్కుల దినోత్సవం

ప్రజాశక్తి - సామర్లకోట, జగ్గంపేట

అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సామర్లకోట పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు నూతలపాటి అప్పలకొండ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య హాజరయ్యారు. మనకు ఉండే హక్కుల గురించి ప్రతి పౌరునికీ అవగాహన ఉండాలన్నారు. భారతదేశంలో 1993లో పార్లమెంట్లో జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆమోదించగా రాష్ట్రాల్లో కూడా మానవ హక్కుల కమిషన్లు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ మానవ హక్కుల కమిషన్లో సామాన్య ప్రజలకు ఏ సమస్యలున్నా, ఆయా శాఖల అధికారుల ద్వారా ప్రజలకు ఇబ్బంది కలిగినా, మానవ హక్కులకు భంగం కలిగినా జాతీయ, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేసి న్యాయం పొందవచ్చన్నారు. ఈ వేడుకలో జుత్తిక అప్పారావు, కుంచే నానిబాబు, ఎండి వలీబాషా, ఎండి మున్నార్ పాల్గొన్నారు.

జగ్గంపేటలోని శ్రీస్వామి వివేకానంద విద్యాసంస్థల్లో ప్రిన్సిపల్, కరెస్పాండెంట్ ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రఘురామ్ మాట్లాడుతూ మానవ హక్కులు మనిషి పుట్టుకతోనే పొందే స్వేచ్ఛ, సమానత, గౌరవం వంటి విలువలను గుర్తు చేస్తుందన్నారు. మానవ హక్కులు తెలియజేసే సాంస్కృతిక కార్యక్రమాల చార్టులు, ప్లే కార్డ్సను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ దేవరపల్లి చెన్నారావు ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏలేశ్వరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సునీత, వైస్ ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సామర్లకోటలో మానవ హక్కుల దినోత్సవం

గొల్లప్రోలులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఎస్ఎఫ్ఐ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కరప, గొల్లప్రోలు

గొల్లప్రోలు ఎస్ఎఫ్ఐ 25వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఎస్ఎఫ్ఐ నాయకులు పోస్టర్ను ఆవిష్కరించారు. మండల కార్యదర్శి వడ్డి కాసులు మాట్లాడుతూ.. ఈ నెల 12, 13, 14 తేదీల్లో ఎస్ఎఫ్ఐ 25వ రాష్ట్ర మహాసభలను తిరుపతిలో నిర్వహిస్తున్నారని, ఈ మహాసభలు విద్యారంగంలో ఉన్న సమస్యలను చర్చించి వాటిని పరిష్కరించడానికి ఉపయోగ పడతాయని చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వెయ్యకుండా తీవ్ర ఇబ్బందులు పెడుతోందని, కాలేజీలు ఫీజులు కట్టమని విద్యార్థులపై ఒత్తిడి తెస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్, చరణ్, వినయ్, నవీన్, సిద్ధు, రాజీ పాల్గొన్నారు.

కరప ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎ.సంజయ్ వేళంగి హైస్కూల్ వద్ద పోస్టర్ను ఆవిష్కరించారు. మండల కార్యదర్శి సంజయ్ పాల్గొన్నారు.

అధిక దిగుబడికి పొలంబడి దోహదం

ఆదర్శ రైతులను సత్కరిస్తున్న ఎడిఎ

ప్రజాశక్తి- సామర్లకోట

తక్కువ పెట్టుబడితో రైతులు అధిక దిగుబడులు సాధించేందుకు పొలంబడి కార్యక్రమాలు దోహదం చేస్తాయని వ్యవసాయ శాఖ ఎడిఎ కె.దుర్గా లక్ష్మి పిలుపు ఇచ్చారు. మండలంలోని ఉండూరులో బుధవారం పొలంబడి క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. సార్వా సీజన్లో గ్రామంలో 14 వారాలు పాటు పొలంబడి కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసిన సందర్భంగా చేపట్టిన ఈ వేడుకలో ఎడిఎ కె.దుర్గాలక్ష్మి మాట్లాడుతూ రైతులు తక్కువ పెట్టుబడితో అధిక నాణ్యత కలిగిన దిగుబడులు సాధించేలా వ్యవసాయ పద్ధతులను అనుసరించాలన్నారు. పొలంబడి ముఖ్య లక్ష్యాలైన ఆరోగ్యకరమైన పంట పండించడం, మిత్ర పురుగులను సంరక్షించడం, ప్రతివారం పొలాన్ని పరిశీలించడం, రైతును తన పొలం పండితునిగా తీర్చిదిద్దడం వంటి అంశాలను ఆచరణలో పెట్టాలని సూచించారు. పొలంబడి ఆదర్శ రైతు పేపకాయల సుబ్బారావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మురళీధర్, కొప్పిరెడ్డి వీరాస్వామి, ఉండూరు సొసైటీ అధ్యక్షుడు బత్సల వెంకటరమణమూర్తి (జెమీ), బత్సల గంగాధర్, ఎంపిటిసి సలాది తాతాజీ, కొప్పిరెడ్డి రమణి, నిమ్మన నరసింహ ఎఇఒ రూప, శాంతికమల, విఎఎలు భవిత, జాయ్ పాల్గొన్నారు.

సినర్జీ స్కూల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీప్రకాశ్ సినర్జీ స్కూల్లో సైన్స్‌ఫెయిర్

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ సురేష్ నగర్లోని శ్రీప్రకాశ్ సినర్జీ స్కూల్లో బుధవారం బ్లిట్జ్-2025 పేరుతో సైన్స్ ఫేర్ నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన, ఆవిష్కరణా స్ఫూర్తి పెంపొందించే లక్ష్యంతో ఈ వేడుకను నిర్వహరించిననట్టు ప్రిన్సిపల్ ఎం.శ్రీదేవి తెలిపారు. ఫేర్లో సైన్స్, టెక్నాలజీ, రోబోటిక్స్, వ్యవసంయ, పర్యావరణ సంరక్షణ, ఎయిరోడైనమిక్ తదితర విభాగాలకు చెందిన అనేక వినూత్న మోడల్స్ను విద్యార్థులు ప్రదర్శించారు. సంస్థ డైరెక్టర్ సిహెచ్.విజయ్ ప్రకాశ్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు, వారి విజ్ఞానాన్ని విస్తరించేందుకు స్కూల్ తరచూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేసి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైసిపి ఆధ్వర్యాన బైకు ర్యాలీలు

ప్రజాశక్తి - జగ్గంపేట, కిర్లంపూడి

సిఎం చంద్రబాబు మోసాలను వ్యతిరేకిస్తూ ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేశారని వైసిపి ప్రత్తిపాడు నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైసిపి నాయకులు ప్రజల నుంచి సేకరించిన కోటి సంతకాల పత్రాలను బుధవారం కిర్లంపూడి ఆయన నివాసం నుంచి జిల్లా పార్టీ కార్యాలయానికి పంపించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ పార్టీ అధినేత జగన్ ఈ కోటి సంతకాల సేకరణకు పిలుపునిచ్చారన్నారు. ఆయన పిలుపుమేరకు నియోజకవర్గంలో సంతకాలను సేకరించి జిల్లా పార్టీ కార్యాలయానికి పంపిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్సి ఎ.లక్ష్మీకుమారి, ప్రత్తిపాడు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ పాల్గొన్నారు.

వైసిపి కోటి సంతకాల ఉద్యమంలో జగ్గంపేట నియోజకవర్గంలో సేకరించిన సంతకాల పేపర్లను బుధవారం జిల్లా పార్టీ కార్యాలయానికి పంపించారు. పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రి తోట నరసింహం ఈ సంతకాల పత్రాలను పంపే వ్యాన్ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట రామ్జీ, పార్టీ పరిశీలకులు కొప్పన శివనాథ్, గండేపల్లి ఎంపిపి చలగల దొరబాబు, పార్టీ నాయకులు రామకుర్తి మూర్తి, రావుల గణేష్ రాజా, భూమాడి గణపతి, కరుటూరి వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

కోటనందూరులో ర్యాలీలో పాల్గొన్న వైసిపి జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా

కోటనందూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణకు రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలు మద్దతు ఇస్తున్నారని వైసిపి జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. ఆ సంతకాలు చేసిన పత్రాలను బుధవారం వేలాదిమంది భారీ ర్యాలీతో జిల్లా తరలించి అక్కడి నుంచి విజయవాడ చేరుతుందని రాజా అన్నారు. ఈ కార్యక్రమంలో లగుడు శ్రీను, లాలం బాబ్జి, చింతకాయల చినబాబు, జిగటల వీరబాబు, గొర్ల రామచంద్రరావు, దొడ్డి బాబ్జి, జగటాలకోట సత్తిబాబు, గర్నింగు దొరబాబు, కురందాసు రాము పాల్గొన్నారు.

తాళ్లరేవులో వీడియోకాన్ఫరెన్స్లో మాట్లాడుతున్న ఉద్యోగులు

ఉద్యోగులతో మంత్రి పవన్ మాటామంతీ

ప్రజాశక్తి-తాళ్లరేవు, జగ్గంపేట

పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి ఉద్యోగులంతా సమిష్టిగా కృషి చేయాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మాటా మంతి కార్యక్రమంలో భాగంగా అమరావతి నుంచి బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉద్యోగులతో ఆయన మాట్లాడారు. తాళ్లరేవు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ లక్ష్మణరావు, డిప్యూటీ ఎంపిడిఒ విజెవి.రమణ, ఎఒ సత్యనారాయణ పాల్గొన్నారు.

జగ్గంపేట ప్రమోషన్స్ పొందిన పంచాయితీ రాజ్ ఉద్యోగులతో ఆ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం నిర్వహించిన మాటా మంత్రి కార్యక్రమాన్ని స్థానిక అధికారులు వీడియో ద్వారా వీక్షించారు. ఇన్ఛార్జి ఎంపిడిఒ ఎవిస్.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

టెన్నిస్ పోటీల్లో రన్నరప్‌గా సూరిబాబు రాజు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈ నెల 6 నుంచి 10 వరకూ మహారాష్ట్రలోని కొల్హాపూర్లో జరిగిన జాతీయ స్థాయి సీనియర్స్ టెన్నిస్ పోటీల్లో పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, ఎఆర్.రావు రన్నరప్స్గా నిలిచారు. బుధవారం జరిగిన ఫైనల్స్ పోటీలో వారు ఈ విజయం సాధించారు. పలువురు వారికి అభినందనలు తెలిపారు.

ప్రభుత్వాసుపత్రిలో గర్భిణులకు అన్నదానం

ప్రజాశక్తి - పెద్దాపురం



ఆసుపత్రిలో గర్భిణులకు అన్నదానం

స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి వివిధ వైద్య పరీక్షలు, వైద్య సేవల నిమిత్తం బుధవారం వచ్చిన గర్భిణులకు మన పెద్దాపురం ఫేస్బుక్ బృందం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. మండల తహశీల్దారు సిహెచ్.వెంకటలక్ష్మి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉమామహేశ్వరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫేస్బుక్ అడ్మిన్ పెదిరెడ్డి నరేష్ మాట్లాడుతూ కాకినాడకు చెందిన ఫ్రెండ్స్ ఫర్ ఫ్రెండ్ అసోసియేషన్ సహాయ సహకారాలతో ఈ అన్నదానం నిర్వహించామన్నారు. 88 వారాలుగా దాతల సహాయ సహకారాలతో ఈ అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. కెఎస్ఎస్.సాయిరాం, సిహెచ్.వీరభద్రరావు, నెల్లూరి వెంకటేశ్వరరావు, వీరా వెంకటేశ్వరరావు, మన పెద్దాపురం గ్రూప్ సభ్యులు ఆనంద్, వడ్డి సత్యనారాయణ, రాఘవులు, హైదర్ అలీ, హర్ష, నాగలక్ష్మి, జి.ఉమా శేఖర్, కె.లక్ష్మి, రత్నం పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పేకాట శిబిరాలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - నల్లజర్ల, పెద్దాపురం

నల్లజర్ల మండలంలోని పోతవరంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు బుధవారం దాడి చేశారు. ఈ దాడిలో ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి రూ.40,130 నగదు, 11 ద్విచక్ర వాహనాలు, 6 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ దుర్గాప్రసాద్ తెలిపారు. ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

పెద్దాపురం మండలం ఆనూరు శివారులో బుధవారం ఎస్ఐ వి.మౌనిక ఆధ్వర్యంలో పోలీసులు పేకాట శిబిరంపై దాడి చేసి ఇద్దరిని అరెస్టు చేశారు. వారి వద్ద నుండి రూ.2 వేల నగదు, 4 బైకులు, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు.

6.5 కిలోల వెండి ఆభరణాల చోరీ

ప్రజాశక్తి - పెద్దాపురం

రాయభూపాలపట్నంలోని శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో బుధవారం తెల్లవారుజామున ఆలయంలో దొంగలు వెండి కిరీటం, వెండి కవచం చోరీ చేశారని పోలీసులు తెలిపారు. 6.5 కిలోల ఈ వెండి ఆభరణాలు చోరీ అయినట్టు ఆలయ చైర్మన్ గుణ్ణం వీరభద్రరావు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. ఎస్ఐ వి.మౌనిక సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

వలస కూలీలకు ఆహార ధాన్యాల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మిషన్ అన్నపూర్ణ స్వచ్ఛంద సంస్థ ద్వారా బుధవారం వేముల వీరభద్ర రావు 100వ జయంతి సందర్భంగా ఆయన కుమారుడు వెంకటరాజు ఆర్థిక సాయంతో పట్టణ శివారులో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు ఆహార ధాన్యాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మిషన్ అన్నపూర్ణ సహాయనిది వ్యవస్థాపకులు దేవత రాజేష్ కుమార్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా గత ఆరు సంవత్సరాలగా ప్రతిరోజు ఏదో ఒక ప్రదేశంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు

సౌత్ జోన్ వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-కాకినాడ

జెఎన్‌టియుకె క్రీడా ప్రాంగణంలో ఈ నెల 14వ తేదీ వరకూ నిర్వహించే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ టోర్నమెంటు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యింది. ఎపి వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, విశాఖపట్నం వెస్ట్ ఎంఎల్‌ఎ, పి.గణ వెంకట రెడ్డి నాయుడు ప్రారంభించారు. జెఎన్టియుకె క్రీడా ప్రాంగణంలో విసి ప్రొఫెసర్ సిఎస్ఆర్‌కె.ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన ఈ ప్రారంభోత్సవంలో ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, అర్జున అవార్డు గ్రహీత, మాజీ అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు పి.వెంకట రమణ, జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్, అదనపు ఎస్‌పి పాటిల్ దేవ్ రాజ్ మనీష్, ఎఐయు అబ్జర్వర్ డాక్టర్ ఇ. త్రిమూర్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి గణబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులు ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రీడాస్ఫూర్తితో ఆడి ఉత్తమ ప్రతిభ చూపాలన్నారు. ఈ టోర్నమెంట్ కు వచ్చిన క్రీడాకారులు, కోచ్ లు టీమ్ మేనేజర్లకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా జెఎన్టియుకె ఆధ్వర్యంలో అన్ని సదుపాయాలు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ పి.సుబ్బారావు, రిజిస్ట్రార్ ఆర్.శ్రీనివాసరావు, ఒఎస్‌డి.కోటేశ్వరరావు క్రీడాకారులు, కోచ్‌లు, మేనేజర్లు పాల్గొన్నారు.

కోతులను తరుముతున్న గ్రామస్తులు

బాబోయ్ కోతుల మంద..

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

అమీనాబాద్‌లో కోతుల బెడదతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఒక మంద కింద గ్రామం మీద పడి రాత్రీ పగలూ తేడా లేకుండా భయభ్రాంతులకు గురి చేస్తూ ఇళ్లల్లోకి వస్తున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు కోతులను చూసి హడలెత్తిపోతున్నారు. కొంతమందిని బెదిరించి ఇంటిలో ఉన్న తినుబండారాలను ఎత్తుకు వెళుతూ ఎవరు అడ్డు వస్తే వారిని కరిచి వెళ్లిపోతున్నాయని వాపోతున్నారు. కోతుల బెడద నుండి రక్షించాలని కోరుతున్నారు.

మండల సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-తాళ్లరేవు

మండల సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నికైనట్లు వెలుగు ఎపిఎం కెవికె.శైలేష్ తెలిపారు. ఇప్పటి వరకు ఉన్న కార్యవర్గ పదవీకాలం పూర్తి కావడంతో బుధవారం వెలుగు మండల కార్యాలయంలో సమాఖ్య సర్వసభ్య సమావేశం అధ్యక్షురాలు జల్లి ధనలక్ష్మి అధ్యక్షతన నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారని తెలిపారు. నూతన అధ్యక్షురాలిగా ఉండ్రు భార్గవి, కార్యదర్శిగా కె.మంగాదేవి, ఉపాధ్యక్షురాలుగా బిహెచ్.విజయలక్ష్మి, సహాయ కార్యదర్శిగా బి.ఓంకారేశ్వరి, కోశాధికారిగా ఎం.నాగవేణి ఎన్నికయ్యారని తెలిపారు.

ప్రత్యేక రహదారి కోసం వినతి

ప్రజాశక్తి రౌతులపూడి

మండలంలోని క్వారీ ప్రాంతం నుంచి జాతీయ రహదారిని కలుపుతూ ప్రత్యేక మార్గం ఏర్పాటు చేయాలని ఎంఎల్‌ఎ వరుపుల సత్య ప్రభను సినీ దర్శకనిర్మాత ఆర్.నారాయణమూర్తి సోదరుడు రెడ్డి బుల్లబ్బాయి కోరారు. బుధవారం మండల పర్యటనకు వచ్చిన ఎంఎల్‌ఎకు ఆయన వినతిపత్రం అందజేశారు. ప్రత్యేక మార్గం ద్వారా గ్రామాల్లో కాలుష్యం ఇబ్బందులు లేకుండా ఉంటుందని ఆయన పేర్కొన్నారు అంతేకాక సీలేరు జలాలు, సీతపల్లి ఏలేరు, పంపా, తాండవ ద్వారా వంశధారకు కలిపితే రైతులకు ఉపయోగం ఉంటుందని తెలిపారు. సాగు నీటి సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి సాగునీటి ఇబ్బందులు తీర్చాలని ఆయన కోరారు.

జల్ జీవన్ మిషన్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-రౌతులపూడి

మండలంలోని బలరామపురంలో జల్ జీవన్ మిషన్ నిధులు రూ.37,70 లక్షల నిధులతో చేపట్టనున్న తాగునీటి అభివృద్ధి పనులను సర్పంచ్ పైలసీత, ఎంపిటిసి సోమరౌతు రవి బుధవారం ప్రారంభించారు. గ్రామంలో ఉన్న మంచినీటి ట్యాంకు ద్వారా తాగునీరు ప్రజలకు అందిస్తున్నప్పటికీ అధిక జనాభాతో ఆ ట్యాంకు సరిపోకపోవడంతో ఎంఎల్‌ఎ తాగునీటి ఇబ్బందులను ఎంఎల్‌ఎ వరుపుల సత్యప్రభ దృష్టికి తీసుకు వెళ్లడంతో జల జవాన్ మిషన్ నిధులు మంజూరు చేశారని వీరు పేర్కొన్నారు. తాగునీటి అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. నిధులు మంజూరు చేసిన ఎంఎల్‌ఎ వరుపుల సత్య ప్రభకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు నాగేశ్వరరావు, కడుపులో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

ఆదిత్యలో వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి-గండేపల్లి

సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు జెఎన్‌టియుకె ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల రాజీవ్ గాంధీ కళాశాల నిర్వహిస్తున్నారు. మొదటి రోజు పోటీలు వివిధ టీముల మధ్య హోరాహోరీగా సాగాయి. అని ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. దక్షిణ భారతదేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల నుంచి మొత్తం 138 జట్లు ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో పాల్గొంటున్నాయి. తొలిరోజు అలగప్ప యూనివర్సిటీ చెన్నై, కన్నూర్ యూనివర్సిటీ కేరళ, యూనివర్సిటీ, కర్ణాటక క్రిస్ట్ యూనివర్సిటీ తంజావూర్, తదితర యూనివర్సిటీ జట్లు పాల్గొన్నాయి. మొదటి రౌండ్ విజేతలుగా కన్నూర్ యూనివర్సిటీ, మధురై కామరాజు యూనివర్సిటీ తమిళనాడు, జెఎన్‌టియు హైదరాబాద్, వెల్‌టెక్ చెన్నై జట్లు తలపడ్డాయని ఆదిత్య యూనివర్సిటీ వ్యాయామ ఉపాధ్యాయ విభాగాధిపతి డాక్టర్ ఎన్.రవి తెలిపారు. క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా భోజనం, వసతి రవాణా సౌకర్యాలు ఆదిత్య యాజమాన్యం సమకూర్చింది.

రత్నగిరి నూతన బాధ్యతలు చేపడుతున్న వేంద్ర త్రినాధరావు

యాత్రికుల సదుపాయాలపై దృష్టి

ప్రజాశక్తి-శంఖవరం

అన్నవరం సత్యదేవునికి సన్నిధికి వచ్చే యాత్రికుల అవసరాలకు అనుగుణంగా సదుపాయాలు కల్పిస్తానని దేవస్థానం ఇఒ వేంద్ర త్రినాధరావు అన్నారు. బుధవారం త్రినాధరావు నూతన ఇఒగా బాధ్యతలు చేపట్టారు. తొలుత ఇక్కడి నుంచి బదిలీ అయిన ఇఒ వీర్ల సుబ్బారావు నుంచి ఆయన ఛార్జ్ తీసుకున్నారు. అనంతరం వీరిద్దరిని ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఇఒ త్రినాధరావు తన కార్యాలయానికి వెళ్లి పరిపాలనకు సంబంధించి కొన్ని ముఖ్యమైన ఫైళ్లను పరిశీలించి ఆమోదించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ బాబూరావు, అధికారులు, పిఆర్ఒ ప్రసాద్ పాల్గొన్నారు

యల్లమిల్లి ప్రాథమిక పాఠశాల పరిశీలన

ప్రజాశక్తి గండేపల్లి

మండలంలో జెడ్.రాగంపేట యల్లమిల్లిలో ప్రాథమిక పాఠశాలను బుధవారం ఐఆర్టి జిల్లా కో ఆర్డినేటర్, పి.గిరిప్రసాద్ సందర్శించారు. ఆయన విద్యార్థులతో మాట్లాడారు. వారి అవగాహనపై వివరాలు తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడుతూ పిల్లల చదువుపట్ల, వారి అవసరాలు పట్ల సరైన సూచనలు ఇస్తూ ఉపాధ్యాయులు మెలగాలని సూచించారు. సిఆర్‌పి తాతబాబు, పాఠశాల హెచ్‌ఎం పాల్గొన్నారు.

పోక్సో నేరాలకు జీవిత ఖైదు

ప్రజాశక్తి - సామర్లకోట

పోక్సో నేరాలకు పాల్పడితే 10 నుంచి 20 ఏళ్ల అంతకుమించి జీవిత ఖైదు వరకు శిక్షలు పడే అవకాశం ఉందని జిల్లా ప్రాజెక్టు కో ఆర్డినేటర్ బి శ్రీనివాసరావు చెప్పారు. వి.కె. రాయపురం జెడ్‌పి హైస్కూల్‌లో చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, విద్యాశాఖ సంయుక్తంగా బాల్య వివాహ్ ముక్త్ భారత్, పోక్సో చట్టంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సిడిపిఒ జి.ఉష ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హెచ్‌ఎం ఎ.నారాయణరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ 100 రోజుల కాంపెయిన్ నవంబర్ 27 నుంచి మార్చి 8 వరకూ కొనసాగుతుందని తెలిపారు. బాల్య వివాహం నిరోధ చట్టం 2006 ప్రకారం 18 ఏండ్లు పూర్తి కాని బాలిక, 21 ఏండ్లు నిండని బాలుడి వివాహం నేరమని చెప్పారు. వీటిపై సమాచారం వెంటనే 1098, 181, 112 నంబర్లకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ నళిని నేత త్వంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైఆర్ఎల్ కళాశాలలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - సామర్లకోట

రక్తదాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు

రక్తదానంతో మరొకరి ప్రాణం నిలబెట్టిన వారవుతామని వైఆర్ఎల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లావణ్య అన్నారు. రోటరీ క్లబ్ సౌజన్యంతో వైఆర్ఎల్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యాన బుధవారం రక్తదాన శిబిరం బుధవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ లావణ్య మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు కొన్ని సంవత్సరాలుగా రోటరీ ఆధ్వర్యాన పలు రక్త దాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని రక్తదానం చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులను కళాశాల చైర్మన్ రవిచంద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కామరాజు, ఎఒ దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులు

టెట్ నుంచి మినహాయించాలని ర్యాలీ

ప్రజాశక్తి-కాకినాడ

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం బాలాజీ చెరువు సెంటర్ నుండి ఆర్‌డిఒ కార్యాలయం వరకూ ర్యాలీ చేపట్టారు. అనంతరం ఆర్‌డిఒ పి.మల్లిబాబుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.రవి చక్రవర్తి మాట్లాడుతూ ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో వెంటనే రివ్యూ పిటిషన్ వేయాలని, పార్లమెంటులో ఆర్‌టిఇ యాక్ట్ సెక్షన్ 23(1)ను అమెండ్మెంట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, సింగల్ టీచర్ సమస్యలు పరిష్కరించాలని, ఇప్పటికే బదిలీలు పొంది వారి స్థానాలలో కొత్తవారు రాక అక్కడే కొనసాగుతున్న టీచర్లను వెంటనే బదిలీ అయిన స్థానాలకు రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు.. సంఘం పూర్వపు రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకర వర్మ, జిల్లా అధ్యక్షుడు సిహెచ్ సూరిబాబు, ప్రధాన కార్యదర్శి కెవివి.నగేష్, జిల్లా సహాధ్యక్షురాలు బి.నాగమణి, పివిఎన్.గణేశ్వరరావు, టి.సీతారామయ్య, ఆర్.జయప్రకాష్, డి.కనక దుర్గా దేవి, ఎ.సీతారామరాజు, సిహెచ్.ఆశీర్వాదం, పి.రాజబాబు, ఎస్ఎస్ఆర్‌కె.ప్రసాద్, పి.గిరిధర్ గోపాలరావు, ఐ.ప్రసాదరావు, సిహెచ్.త్రిమూర్తులు, సిహెచ్‌వి.రమణ, ఎస్.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు పనుల పరిశీలన

ప్రజాశక్తి- తాళ్లరేవు

సుంకరపాలెం జంక్షన్ నుంచి యానాం ద్రాక్షారామ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు, సుంకరపాలెం సర్పంచ్ టిల్లపూడి నాగేశ్వరరావు బుధవారం పరిశీలించారు. ఎంతో కాలంగా రోడ్డు అధ్వానంగా ఉండడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. ముమ్మిడివరం ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నిధులు మంజూరు చేయించటం అభినందనీయమన్నారు. ఈ ప్రాంత ప్రజల తరపున ఆయనకు నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

కోరంగి వంతెన నిర్మాణానికి రూ.13 కోట్లు

ప్రజాశక్తి- తాళ్లరేవు

మండలంలోని కోరంగి పంచాయతీ పాతకోరంగి వంతెనకు బదులుగా కోరంగిలో మరో వంతెన నిర్మాణానికి రూ.13 కోట్లు మంజూరైనట్లు ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎపి రూరల్ రోడ్స్ స్ట్రెంతనింగ్ ప్రాజెక్ట్ గ్రాంటు ద్వారా ఈ నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ వంతెన నిర్మాణం ద్వారా పాత కోరంగి గ్రామ ప్రజలకు, రైతులకు, పటవల రైతాంగానికి ఎంతో మేలు చేకూరుతుందన్నారు. మండలంలోని ఎన్‌హెచ్ 216 నుండి రామన్నపాలెం వరకూ 1.06 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి రూ.58 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఎంఎల్‌ఎకు టిడిపి మండల అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

డిగ్రీ కళాశాలలో కెమిస్ట్రీ డే

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ దేవరపల్లి చెన్నారావు ఆధ్వర్యంలో బుధవారం కెమిస్ట్రీ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.సునీత పాల్గొని రసాయన, భౌతిక, వైద్య, అర్థ శాస్త్రాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బాలరాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అప్పుల మయంగా ఆంధ్రప్రదేశ్

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అప్పుల మయంగా మారుస్తున్నారని వైసిపి మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఆర్థిక విధానాలపై ధ్వజమెత్తారు. పక్క రాష్ట్రంలో ప్రైవేట్ సంస్థలకు భూములను రూ.వందల కోట్లకు విక్రయిస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం పప్పు బెల్లం పంచినట్టు రూపాయికి వందకు ధారాదత్తం చేయడమేటని ప్రశ్నించారు. దీని వెనుక అధికార పార్టీకి లబ్ధి ఉందని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నా కాగ్ లెక్కలు మాత్రం తిరోగమనాన్ని సూచించడం విచారకరమన్నారు. ఇటీవల విడుదల చేసిన కాగ్ నివేదికల ప్రకారం రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉత్పన్నం అవుతోందన్నారు.

సమావేశంలో పాల్గొన్న సగర సంఘం నాయకులు

ప్రభుత్వం సగరులను గుర్తించాలి

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సగరలను గుర్తించాలని బిసి ఐక్య సంఘర్షణ సమితి కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. చిన్నశంకర్లపూడిలో సగర రామాలయం వద్ద ఏపూరి శ్రీనివాసరావు అధ్యక్షతన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సగర సంఘం జిల్లా అధ్యక్ష ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సమావేశానికి సగర సంఘం మాజీ అధ్యక్షులు ములికే సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు నక్కా కిషోర్ పాల్గొన్నారు. ములికే సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల 14న జిల్లా సగర సంఘం అధ్యక్షునిగా పోటీ చేస్తున్న గుర్రం మహాలక్ష్మిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చనిబోయిన నాగేశ్వరరావు, ఏపూరి రాంబాబు, బద్దేటి వెంకట్రావు, రాసనబోయిన బుచ్చియ్య పాల్గొన్నారు.

లింక్ దస్తావేజు పోయినది

నా క్లయింటు **కుడిపూడి బాబు ముత్యం అనే చిన్ని,** S/o. విశ్వనాథ్, డో.నెం. 73-4-2/1, నారాయణపురం, రాజమండ్రి కాపురస్తులు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు యొక్క దస్తావేజుకు లింకు దస్తావేజు అయిన క్రయ **దస్తావేజు నెం. 6931/2010, తేది.20-8-2010, SRO, రాజానగరం** నెంబరు గల ఒరిజినల్ లింకు దస్తావేజు **ది. 02-12-2020వ తేదీన** నారాయణపురం నుండి ప్రకాష్‌నగర్ ప్రయాణించుచుండగా మార్గ మధ్యలో ఎక్కడో పడిపోయినది. ఎంత వెతికినా కనిపించలేదు. సంబంధిత పోలీసు వారికి కూడా నా క్లయింటు కంప్లెయింట్ ఇవ్వగా Not Traced అని సర్టిఫికెట్ **ది. 24-12-2020న** ఇచ్చియున్నారు. అయినప్పటికి పై నెంబరు గల ఒరిజినల్ లింకు దస్తావేజు అనగా 6931/2010 ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది అడ్రసుకు ఈ ప్రకటన తేదీ నుండి వారం రోజులలోగా తెలియపరచగలరు.

ఎన్.రవిశంకర్, అడ్వకేట్
డో.నెం.79-16-05, పోస్టల్ కాలనీ
వివేకానంద నగర్, రాజమండ్రి
సెల్: 9440324108

PUBLICATION

IN THE COURT OF THE HON'BLE
ASST SESSIONS AND SENIOR CIVIL JUDGE:
Dr. B. R. AMBEDKAR
KONASEEMA DIST: AMALAPURAM
IP No.18 of 2025

Between:
Shriram Finance Limited, Amalapuram Branch, rep by its GPA holder
S.Subrahmanyeswara Rao, Amalapuram ...Petitioner
Vs
Tirugulla Bhima Shankar and others ...Respondents

Respondents 1: Tirugulla Bhima Shankar, S/o. Satyam, D.No.6-135, Gowtham Nagar, Peruru, Amalapuram (M) -533218
Respondents 2: Muttabattula Suryanarayana, S/o.Bhethala Swamy, D.No.7-64, Ambedkar Nagar, Ramalayam Street, Peruru, Amalapuram (M) -533218
Respondents 3: Tirugulla Manga Devi, W/o. Bhima Shankar, D.No.6-135, Gowtham Nagar, Peruru, Amalapuram (M) -533218

The above named Petitioner company has instituted the above Insolvency Petition against you, and the same stands posted to **17-12-2025** at **10.30 A.M.** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.
//by the orders of the Hon'ble court//

V.R.Vidya Sankaram,
Amalapuram — Advocate, Amalapuram
Dt.09-12-2025 — Cell: 98492 93793

సమావేశంలో మాట్లాడుతున్న జెసి

పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు

ప్రజాశక్తి-కాకినాడ

జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా సాగేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో రెవెన్యూ, వ్యవసాయ, పౌరసరఫరాల శాఖల అధికారులతో ఖరీఫ్ ధాన్యం సేకరణ ప్రక్రియపై జెసి సమీక్షించారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణ ప్రక్రియకు సంబంధించి ఇప్పటివరకు 1.64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేశామన్నారు. రైతులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న కనీస మద్దతు ధరకే తమ పంటను అమ్ముకునేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా రైతుల నుంచి సేకరిస్తున్న ధాన్యానికి నిర్ణిత సమయంలో రైతులకు సొమ్ము పొందేలా చేయాలని ఆదేశించారు. డిఆర్ఒ జె.వెంకటరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్‌కుమార్, దేవులా నాయక్, సత్యనారాయణ రాజు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను సహించం

ప్రజాశక్తి - జగ్గంపేట, కిర్లంపూడి

అక్రమ అరెస్టులు, నిర్బంధాలను వైసిపి చూస్తూ ఊరుకోదని ఆ పార్టీ విద్యార్థి విభాగం ఉభయ గోదావరి జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ తోట రామ్‌జీ హెచ్చరించారు. కిర్లంపూడి మండలం వీరవరంలో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని వైసిపి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మంగళవారం నిరసనలు చేపడితే రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో అరెస్టులు చేయించిందన్నారు. పేద విద్యార్థులకు విడుదల చేయాల్సిన రూ.7800 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఉద్యోగాలు

ప్రజాశక్తి- కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన ఫిషరీస్, ఆక్వా కల్చర్ విద్యార్థులు హైదరాబాద్‌లోని జెంటిల్ బయోసైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లో ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు, ఆక్వా కల్చర్, ఫిషరీస్ విభాగాధిపతి డాక్టర్ కెఎన్.మూర్తి అభినందించారు. ఆక్వాకల్చర్ విభాగం జెంటిల్ బయోసైన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

మట్టి నమూనాల సేకరణపై అవగాహన

ప్రజాశక్తి-ఏలేశ్వరం

వ్యవసాయ పర్యవేక్షణలో భాగంగా మట్టి నమూనాల సేకరణ, పరీక్ష విధానాలపై విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారి పికెవి.లక్ష్మి పంటలు మంచి దిగుబడి రావాలంటే మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు చేయించి వాటికి తగువిధంగా విత్తనాలు, సమతుల్య పోషకాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆత్మ బిటిఎమ్ నీలి బాబూరావు సేకరించిన ఈ కార్యక్రమంలో ఎఇఒ సత్య, వీఎలు రాజ్ కుమార్, దీప్తి, ప్రకృతి అధ్యాపకులు విద్యార్థులు ఉన్నారు.

ఒరిజినల్ లింక్ దస్తావేజు పోయినది

మామిడి రాజ్యలక్ష్మి భర్త వీరేశలింగం డోర్‌నెం. 6-3-5/1/3, TRISTAR HOMES 1st Floor కన్నాపురం ఖమ్మం జిల్లాలో నివసిస్తున్న నేను తెలియజేయునది. నాయొక్క 03-12-2025 దస్తావేజు నెం.11658/2025 SRO రాజమండ్రికు సంబంధించిన ఒరిజినల్ లింక్ దస్తావేజు అయిన ది.16-12-1989 దస్తావేజు నెం.8996/1989 SRO రాజమండ్రి నెంబరు గల దస్తావేజు ది.04-12-2025 వ తేదిన శ్యామలా సెంటర్ ఏరియాలో కలర్ జిరాక్స్ తీసుకోవడానికి వెళ్తుండగా పడిపోయినది.రాజమండ్రి 2టౌన్ పోలీస్‌స్టేషన్ పరిదిలోకి వస్తుంది. ఎవరికైన లింక్ దస్తావేజు దొరికిన యెడల ఈక్రింది ఫోన్ నెంబరుకు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

మామిడి రాజ్యలక్ష్మి
సెల్.9848244274

దస్తావేజు పడి పోయినది

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం వివి మెరక గ్రామం ప్రగతి నగర్ కు చెందిన బత్తుల లక్ష్మణరావు S/o.వెంకట స్వామి కు చెందిన ప్రోపర్టీ దస్తావేజు పడిపోయినది. దస్తావేజు నెంబర్ 631/1-2003. ది.05-12-2025 తేదీన మలికిపురం సెంటర్లో ప్రోపార్టీ దస్తావేజు జిరాక్స్ తీయించుకొని వివి మెరక గ్రామం ప్రగతి నగర్‌లోని ఇంటికి తిరిగి వెళ్ళు తుండగా మార్గం మధ్యలో పడిపోయింది. దస్తావేజు దొరికిన వారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

బత్తుల లక్ష్మణరావు
S/o.వెంకట స్వామి
డోర్‌నెం.3-7, వివిమెరక గ్రామం
ప్రగతి నగర్, సఖినేటిపల్లి మండలం

పాస్‌పోర్టు పడిపోయినది

డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం, పేరవరం గ్రామానికి చెందిన రంకిరెడ్డి మౌనిక, భర్త ఇమ్మానియేలు అను నేను ది.06-12-2025 సం॥ర౦॥ తేదీన నా పాస్‌పోర్టునెం.**U1856034**ను తీసుకుని పాస్‌పోర్టు రెన్యూవల్ నిమిత్తం పేరవరం సెంటరుకు వచ్చేసరికి నా పాస్‌పోర్టు ఒరిజినల్ గల బ్యాగ్ ఎక్కడో పడిపోయినది. నా పాసుపోర్టు కొరకు చుట్టు ప్రక్కల అంతా వెతికిన దొరకలేదు. దొరికిన యెడల క్రింది అడ్రస్‌కు ఇవ్వగలరు

రంకిరెడ్డి మౌనిక
భర్త ఇమ్మానియేలు
పేరవరం గ్రామం, ఆత్రేయపురం మండలం
డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్. 8297721300

పదోన్నతులు పొందిన కార్యదర్శులతో అధికారులు

ప్రమోషన్ పొందిన కార్యదర్శులకు ఘన సత్కారం

ప్రజాశక్తి -కరప

ఇటీవల ప్రమోషన్ పొందిన మండలంలోని పలువురు పంచాయితీ కార్యదర్శులను బుధవారం ఘనంగా సత్కరించారు. ఎంపిపి పెంకే శ్రీలక్ష్మి సత్తిబాబు అధ్యక్షతన ఎంపిడిఒ జె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కృషితోనే ప్రమోషన్స్ లభించేయని పేర్కొన్నారు. డిప్యూటీ ఎంపిడిఒలుగా పినిశెట్టి వీరభద్రరావు, బ్రహ్మానందం పదోన్నతి పొందగా, గ్రేడ్ వన్ కార్యదర్శులుగా యు.నిర్మలాదేవి, పి.ఉమామహేశ్వరి, సురేష్, సచివాలయం వెల్ఫేర్ డిప్యూటీ ఎంపిడిఒగా కర్రి శ్రీనివాస్ ప్రమోషన్ పొందారు. మండల సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, ఎంపిడిఒ కార్యాలయ అధికారులను ఘనంగా సత్కరించారు. సూపరింటెండెంట్ నరసింహం, ఎఇ నాగేష్, టి.సుబ్రహ్మణ్యం, ఎపిఒ రాయి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

పలువురికి మాజీ ఎంఎల్‌ఎ పొన్నాడ పరామర్శ

ప్రజాశక్తి -తాళ్లరేవు

మండలంలోని పలువురిని మాజీ ఎంఎల్‌ఎ పొన్నాడ సతీష్ కుమార్ పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో శస్త్ర చికిత్స చేయించుకున్న జార్జిపేటకు చెందిన వాసంశెట్టి అర్జునరావు, కట్టా నాగబాబును పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెట్ల సూర్యనారాయణ రాజు, దడాల జగదీష్, పేర్ని ఆదినారాయణమూర్తి, రేవు నాగేశ్వరరావు, మందపల్లి రాంబాబు, శీలి రాజు పాల్గొన్నారు.

మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా వంశీ, మనోజ్

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక శ్రీ వీర్రాజు హైస్కూల్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న పెద్దాపురం ఛాంపియన్స్ లీగ్ క్రికెట్ పోటీలో బుధవారం రెండు మ్యాచ్‌లు జరిగాయి. ఎస్‌విహెచ్‌ఎస్‌సిసి, విల్లో వారియర్స్ మధ్య జరిగిన మొదటి మ్యాచ్‌లో విల్లో వారియర్స్ విజయం సాధించగా శ్రీకాంత్ వారియర్స్ మధ్య జరిగిన రెండవ మ్యాచ్‌లో ఎయుకె విజయం సాధించింది. మొదటి మ్యాచ్‌లో వంశీ, రెండవ మ్యాచ్‌లో మనోజ్ లు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ సాయి, నాగేంద్ర సాయి, భీమ సాయి లు పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ భీమవరం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), భీమవరం వారి కోర్టులో
O.S.No.289/2008

Between:
వాది : వావిలాల విజయలక్ష్మి
Vs
ప్రతివాది: వావిలాల లక్ష్మీకాంతం వగైరా
4వ ప్రతివాది : బేత ఇందిరాదేవి, W/o.కృష్ణ, గుడ్డిగూడెం, గోపాలపురం మండలం, తూ.గో.జిల్లా.

పై నంబరు దావాలో అనేక పర్యాయములు 4వ ప్రతివాదికి శ్రీకోర్టు వారి ద్వారా సమన్లు పంపించినప్పటికీ అందుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము పై 4వ ప్రతివాది ది.22-12-2025 సం॥ తేదీన ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియపర్చుకొనవలెను. అట్లు కాని ఎడల శ్రీకోర్టు వారు మీ పరోక్షమందు తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది.

కూనపరాజు గోపాలకృష్ణంరాజు
ప్రాంతం:భీమవరం — వాది తరపు అడ్వకేట్
తేది.10-12-25 — శ్రీరామపురం, భీమవరం.

మహారాజశ్రీ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో I.P.No.9/2023

Between:-
మున్నింగి సత్య సంతోష్ కుమార్ ...పిటిషనర్
మరియు
నిల్లా నాగేశ్వరరావు వగైరా ...రెస్పాండెంట్టులు.

R16. అక్కల తాతబ్బాయి నాయుడు తండ్రి వెంకటేశ్వరరావు, డోర్‌నెం.1-11, మెయిన్‌రోడ్డు, నంగవరం, ఉప్పలగుప్తం మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్
R 21. నుదురుపాటి శ్రీనివాస్ తండ్రి Not-known, ప్లాట్ నెం.97, విపాశన వద్ద, పోలీస్ కాలనీ, కుసుమనగర్, వనస్థలిపురం, హైదరాబాద్, తెలంగాణా రాష్ట్రం.
R49. దివేదుల సతీష్ తండ్రి చంద్రశేఖర్ C/o. డి.చంద్రశేఖర్, డోర్‌నెం. 5-122, కంసాలివారి వీధి, కాకినాడ, కాకినాడ జిల్లా.
R50. గొలకోట ఫణీంద్రకుమార్ తండ్రి సర్వేశ్వరరావు, డోర్‌నెం.9-152-1, ఈనాడు టెంట్ హౌస్ వద్ద,ఇంద్రపాలెం, కాకినాడ, కాకినాడ జిల్లా.

యిందలి పిటిషనరు తనను ఇన్‌సాల్వెంటుగా డిక్లేర్ చేయమని వగైరా పరిహారములు కోరుతూ ఐ.పి. మీ వగైరాలపై దాఖలు చేయగా సదరు పిటిషనులో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ ఉద్దేశపూర్వకముగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున సదరు ఐ.పి. మీ హాజరు కోరుతూ **ది.19-12-2025** నాటికి వేసినారు. కావున ఆరోజు ఉదయం**10.30ని॥లకు** లగాయితు మీరు స్వయముగాగాని, వకీలు ద్వారా గాని హాజరయి, మీకు గల ఆక్షేపణలు తెలుపగలరు లేని యెడల ఐ.పి. మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా శ్రీ కోర్టువారి ఉత్తర్వుల రీత్యా తెలియజేయడమైనది.

N.S.N.Murthy
అమలాపురం — పిటిషనరు తరపు న్యాయవాది
ది.8-12-2025 — సెల్.9441767978